యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹ : 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

www.facebook.com / christavanaadu
www.christavanaadu.weebly.com

**CHRISTAVANAADU**
**TELUGU FORTNIGHTLY**
**REGD. NEWS PAPER**

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P., INDIA. Call : 9346960601, 9490266640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 10 సంచిక : 20
ఎడిటర్ : వై.కనకరాజు
2016 జూన్ 1-15
పేజీలు : 8

PUBLISHED FROM **VISAKHAPATNAM**
CHRISTAVANAADU WhatsApp : 8333012184

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవ దీవెనలు పొందండి!!!

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**
1-9-52/ఇ/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020.

**యు.పి.ఎఫ్.**
ఆదివారపు సాయంకాల ఆరాధన
**ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్**
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్‌లో జరుగును.



జాయ్ చెరియన్
యు.పి.ఎఫ్.ఫౌండర్ & ప్రెసిడెంట్

సమయము :
సా॥ 5గం॥ల నుండి
8.30 ని॥ల వరకు

అందరికి ఆహ్వానము

వివరములకు :
040-27624030

అన్ని వాహనములకు పార్కింగ్ సౌకర్యము కలదు. బస్ & రైలు (ఎమ్.ఎమ్.టి.ఎస్) సౌకర్యము కలదు.
బస్ నెం. 86,86కె, 86జె కోఠి మరియు సికింద్రాబాద్ నుండి కలవు.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు! 'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★



# పరిశుద్ధుడు

విశ్వవ్యాప్తంగా నేడున్న ఆధ్యాత్మిక గ్రంథాలలో ప్రత్యేక స్థానంలో పరిశుద్ధ గ్రంథముగా క్రైస్తవులు నిత్యము చదువు బైబిలు పరిగణింపబడుతుందనటంలో ఎటువంటి సందేహము లేదు. బైబిలుకు గల ఎన్నో ఆధిక్యతలు తెలుసుకుంటున్న కొలదీ తెలుస్తూనే ఉంటాయి. అత్యధికంగా ప్రపంచ భాషలలో ముద్రింపబడిన గ్రంథంగా బైబిలు గుర్తింపబడింది. బైబిలే ఎందుకు పరిశుద్ధ గ్రంథముగా మానవుల కియ్యబడిందని ఆలోచిస్తే అది అసామాన్యమైన విషయంగానే కనపడ్తుంది. క్రైస్తవులైతే దాన్ని దైవసంకల్పంగా భావిస్తారు. ఇంతకూ క్రైస్తవులమైన మన దగ్గర బైబిలు రూపంలో ఉన్న పుస్తకం పరిశుద్ధమైనదా లేక అందున్న దేవుడు, ఆయన వాక్యం పరిశుద్ధమైనవా? అని ఆలోచిస్తే పుస్తకం ఎటువంటి పరిస్థితులలోను పరిశుద్ధమైనది కాదు సుమా ! అందున్న దేవుడును ఆయన కుమారుడు వెరసి మన ప్రభువైన యేసుక్రీస్తు (వాక్యం) మాత్రమే పరిశుద్ధలుగా మనం భావించాలి. ఇక్కడే ఒక విమర్శ సర్వసాధారణంగా మనకు వినబడుతుంది. దేవుడు పరిశుద్ధుడంటే ఎవరికీ అభ్యంతరం ఉండదు గాని, ఈ విషయంలో

2



సమానత్వాన్ని బోధించేవాడు కావాలి గాని సన్యాసి తత్వాన్ని బోధించేవాడు ఈ సమాజానికి అవసరం లేదు.
- ఘంటా చక్రపాణి
తెలంగాణ విశ్లేషకులు



ప్రార్ధన అంటే దేవున్ని అడుక్కొనే సమయం కాదు. అది దేవునితో మనం సహవాసం చేసే సమయం.
- ఇవాంజిలిస్ట్.పి.ఎస్.రాంబాబు
బెంగుళూరు



పెట్టేవాడి చేతిని పరమాత్ముడు ఎప్పుడూ వదలడంటారు!
- చలపతి రావు
(ఓనమాలు చిత్రంలో)

# హైందవ గ్రంథాల్లోగల శ్లోకాలను వల్లెవేస్తూ క్రీస్తును బోధించే వారందర్నీ చట్టప్రకారం శిక్షించాలి...!

హైందవ గ్రంథాల్లోగల కొన్ని శ్లోకాలు బైబిలుకు అనుకూలంగా ఉన్నాయని భ్రమిస్తూ వల్లె వేస్తున్న ప్రబుద్ధులెందరో నేడు క్రైస్తవ్యంలో తయారయ్యారు. ఆ యా గ్రంథాల్లో ఓ శ్లోకం క్రీస్తును బయల్పరుస్తుంది కాబట్టి క్రీస్తును నమ్మాలట! అదే విషయాన్ని గురించి ఆ యా గ్రంథాలనుబట్టి బోధిస్తున్న హైందవ పండితులను అడిగితే ఆ శ్లోకాలకు వారు వేరే అర్థాన్ని చెబుతున్నారట! ఓ శ్లోకం బైబిలుకి సారూప్యంగా ఉందని క్రీస్తును గురించి చెబుతున్నవారెవరైనా ఆ యా గ్రంథాల్లో వ్రాయబడిన మిగతా వేలాది శ్లోకాలు ఎవర్ని గురించి బయల్పరుస్తున్నట్లో చెప్పరు.. చెప్పలేరు! అలా చెప్పబడిన ఆ యా దేవతలు దేవుళ్లనబడిన వారిని నమ్మాల్సిన అవసరం లేదా? దీనికి సమాధానం అట్టివారి దగ్గరుండదు. అసలు శ్లోకాలు చదివి గ్రహించేంత జ్ఞానం వీరికుందాయన్నది ఆ యా గ్రంథ పండితుల, బైబిలు పండితుల ప్రశ్న! అట్టివారిని అరికట్టేందుకు రకరకాల శ్లోకాలు వారిచే చదివించాలి. వాటి అర్థం చెప్పమనాలి. సంస్కృతంలోనున్న శ్లోకాలు అర్థంగావాలంటే సంస్కృత భాష వారికొచ్చుండాలి. ఆ యా గ్రంథాల్లో వారికి పట్టుండాలి. అవేవీ మచ్చుకు కూడా కానరాని వారా ఏదో ఓ శ్లోకాన్ని ఎత్తి చూపి, అందు యేసు ఉన్నాడంటున్నారు? అని ప్రశ్నించేవారెందరో!

తెలుగు భాషే సరిగా రాని వారు శ్లోకాన్ని కంఠస్తం చేసి అప్పజెప్పుతూ తామో పండితులమన్న భ్రమ కల్పిస్తున్నారు. అమాయక క్రైస్తవుల్ని మోసగిస్తున్నారు. వారికి కంఠస్తమైనవి తప్ప మరింకేశ్లోకాలకు వారు అర్థం చెప్పలేరు. అందుక్కారణం వారికి సంస్కృత భాష రాదు కాబట్టి. విశ్వాసులు అవన్నీ పరీక్షించకపోవడం వల్లే ఆ యా దుర్బోధకుల మాయలో పడిపోతున్నారు. ఇంకొందరైతే తాము హైందవ గ్రంథాలపై పరిశోధన చేసామని, దానికి సర్టిఫికేట్లు కూడా ఆ యా హైందవ సంస్థల వారిచ్చారని ఊదరగొట్టుకుంటున్నారనీ వింటున్నాం. వారి మాటలెంత నిజాలో పరీక్షించాలి. అవి అబద్ధాలైతే అట్టి వారందర్నీ జైల్లోపెట్టాలి. మత బేధాలకు అట్టివారే అనేకచోట్ల కారణమౌతున్నారన్న విషయాన్ని వింటున్నాం.

ఇతరుల గ్రంథాలపై కువిమర్శలు చేసే ప్రతివారు చట్టాన్ని గౌరవించని వారే! అలాంటివారి దుష్ప్రవర్తనే నేడనేక విశ్వాసుల్లో గలిబిలికి కారణమౌతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనున్న ప్రభుత్వాలు ఈ విషయంపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. ఇలాంటి దుర్బోధకులు క్రైస్తవంలో తప్ప మరే భాషా బోధకుల్లోను లేరని వింటున్నాం. అదీ తెలుగు వారిలోనే ఇట్టి దుర్బోధకులుండుట కడుదౌర్భాగ్యం. వారినెంత వేగంగా గుర్తించి శిక్షిస్తే ప్రజలకు అంత మేలంటున్నారు బైబిల్లోపట్టున్నవారు. ఈ విషయమై ప్రభుత్వాలు ఏం చేయనున్నాయో, అధికారుల స్పందనేంటో వేచి చూడాల్సిందే.

**(ఈ వివరణ గతంలో ఇవ్వబడిందే. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను బట్టి దాన్ని మరోసారి ఇస్తున్నాం - ఎడిటర్.)**

## 'క్రైస్తవనాడు' కార్యాలయం అడ్రసు మారింది!

'క్రైస్తవనాడు' పేపరు కార్యాలయ చిరునామ మారింది. సొంత కార్యాలయం ఏర్పాటు జరిగేట్లు పాఠకులు తమ తమ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరని కోరుతున్నాం - ఎడిటర్

**'క్రైస్తవనాడు', 13-237, అంబేద్కర్ నగర్, పాత పోలీస్ స్టేషన్ సెంటర్, టిఐసి పాయింట్ దరి, ఆరిలోవ, విశాఖపట్నం - 530 040.**

**13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040**

'క్రైస్తవనాడు' పేపర్లు మీరు మిస్సయ్యారా? అయితే ఈ వెబ్‌సైట్‌ను దర్శించండి
**www.christavanaadu.weebly.com**

# ఆహారమే ప్రధానం

మాత్రలు వేసుకోవడం కంటే మనం తీసుకునే పలు రకాల ఆహార పదార్థాల ద్వారా విటమిన్లు పొందడం ఆరోగ్యానికి అన్ని రకాలుగా మంచిది. ప్రకృతి సిద్ధంగా లభించే విటమిన్లలోని రసాయనాల మిశ్రమంతోనే మాత్రలను రూపొందిస్తారు. అయితే సహజంగా అందే విటమిన్లు పనిచేసినంత సమర్థంగా మాత్రల్లోని కృత్రిమ విటమిన్లు పనిచేయకపోవచ్చు. అయితే ఫోలేట్‌ను మాత్రం మినహాయించవచ్చు. మహిళల్లో గర్భాశయ నాళాలు పూడుకుపోకుండా చూసుకునే ఫోలిక్ మాత్రలు ఆహారం ద్వారా అందే ఫోలేట్లకన్నా బాగా పనిచేస్తాయి. అయితే ఆహార పదార్థాల్లో లభించే ఇతర పోషకాలనే శరీరం సులభంగా వినియోగించుకుంటుంది. ఆహారం ద్వారా అందే ఫైటోకెమికల్స్ (మొక్కల సంబంధిత రసాయనాలు)తో కేన్సర్, గుండె జబ్బులు వంటివి రావని ఓ అధ్యయనంలో వెల్లడైంది. విటమిన్ మాత్రలు ఎంత మాత్రం పౌష్టికాహారానికి ప్రత్యామ్నాయం కాదని నిపుణులు తేల్చారు.

**Living Word Theological College**
College : Plot No. 152, Netaji nagar, Kapra, A. S. Rao Nagar, Hyderabad.T. S.
Office: # 101, YMCA Complex, Secunderabad - 500 003, T. S.

Are you Born Again and have the call of God upon your life?
Do you have Passion to win souls for Christ ?
Do you want to get thoroughly equipped by the word of God ?
Join now
Hurry Up...!! Limited Seats Available..!!
Register before its too late..!!

Courses Offered :
C. Th
B. Th
( Telugu & English Media)
Course Duration :
2 Years (Residential)
Eligibility :
S. S. C Pass, Intermediate and Above.

For Application & Prospectus Contact :
Registrar
040 - 27804433

*Our specialities :*
*Highly qualified & experienced professors*
*Homely Atmosphere,*
*On field training, fully equipped Library*

For more details contact : Rev. Dr. Dhanraj Kota, Director, 9849272313

సంచలన సువార్తికుడు, రచయిత, జర్నలిస్టు రెవ.టి.ఏ. ప్రభుకిరణ్ గారి
సాక్షి క్రైస్తవ ఆధ్యాత్మిక వ్యాసాల పుస్తకం

**ఆకాశ ధాన్యం**

(ప్రతి ఆదివారం సాక్షి దిన పత్రికలో ప్రచురమవుతున్న క్రైస్తవ వ్యాసాల సంకలనం)



'ఆకాశ ధాన్యం' తో పాటు మరో 2 పుస్తకాలు,
ప్రభుకిరణ్ పాడిన క్రైస్తవ గీతాల CD
పోస్టేజితో సహా కేవలం రూ. 350/- మాత్రమే.
కింది బ్యాంక్ అకౌంట్‌లో జమచేసి
మీ అడ్రసు పోస్టు కార్డుపై రాసి పంపండి
లేదా MO చేయండి




**SBI : T. Prabhu Kiran**
**A/c No : 352 7888 0828**
**(Old MLA Qrts Branch,Hyderabad)**

వివరాలకు :
09502828025

T.A. Prabhu Kiran, Flat No. 406, Imperial Castle APTS, Narayanguda, Hyderabad - 500 027



ప్రొఫెసర్ పి.శామ్ కుమార్
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.

స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో


వాక్యాన్వేషణ

కార్యక్రమాన్ని చూడండి!

నిరీక్షణ టి.వి.లో
ప్రతిరోజు మధ్యాహ్నం
1:30 ని॥ లకు

వివరములకు : 9 666 444 222

# పరిశుద్ధుడు



యేసుక్రీస్తుని అనేకమంది అనేక రకాలుగా విబేధించుట మనం వింటుంటాం, చూస్తుంటాం. యేసుక్రీస్తుని ఎలా పరిశుద్ధునిగా చెప్పగలం అని బైబిలు (చరిత్రలో ఆధారాలు గల గ్రంథం) ను పరిశీలిస్తే... ఆయన పుట్టుటలో పరిశుద్ధత, తల్లిదండ్రులకు లోబడి జీవించు విధానంలో పరిశుద్ధత కనపడ్తుంది. యవ్వన ప్రాయంలో కూడా దైవచిత్తాన్ని నెరవేర్చుటలో ఆయన అనుక్షణం తపించే విధానంలో ఎవ్వరూ ప్రశ్నించలేని పరిశుద్ధత.

తన మూడున్నర సంవత్సరాల దేవుని రాజ్య స్థాపనా సువార్త ప్రకటనలో ఎటువంటి ప్రలోభాలకు, మారణకాండలకు, యుద్ధాలకు, శరీరేచ్ఛలకు లోనుకానటువంటి పరిశుద్ధత. ఈ విషయాల్లో విమర్శకుల, మన జీవితాలెలా ఉంటున్నాయో ఒకసారి పరీక్షించుకొనుట సమంజసం. మానవుల పాపాలను కడిగివేయుటకు తన స్వరక్తాన్ని శిలువలో చిందించుటలోనూ, తద్వారా దైవ సంకల్పాన్ని ఇష్టంగా నెరవేర్చుటలోనూ తేటగా అగుపడే పరిశుద్ధత ఆయనకే సొంతం. శిలువ యాగంలో విపత్కర పరిస్థితులలో కూడా ఒక తల్లికి బిడ్డగా ఆయన తన తల్లిని శిష్యునికి అప్పగించుటలో చూపిన మానవోత్కృష్టమైన పరిశుద్ధత ఆయనది. అటువంటి పరిస్థితులు లోకంలో ఎవరికైనా ఎదురైతే ఏం చేస్తారు? ఆయనలా చేయగలరా? ఆలోచించండి! నేడు మనమెలాంటి జీవితం గడుపుతున్నాం. మన తల్లిదండ్రులెక్కడున్నారు. ఆ శిలువలో ఇష్టంగా తన ప్రాణం మనందరి పాపాల ప్రాయశ్చిత్తం కొరకు పెట్టునప్పుడు కూడా ఆయన గూర్చి "లేఖనం నెరవేర్చునట్లు" అని వ్రాయబడింది. శిలువపై నిస్సహాయస్థితిలో (దేవుడు చెయ్యి విడువగా) కూడా లేఖనాలను గుర్తించుకొనే విధానం అందరికి మార్గదర్శకం. లేఖనాల ను నెరవేర్చు అట్టి విధానం మానవులకు అసాధ్యమనిపించక మానదు. అయినా ప్రయత్నిస్తే సఫలీకృతులగుటకు అవకాశ ముంటుంది. నిస్వార్థంతో ఆ విధంగా మనము చేస్తే దేవుడే మనకు సహాయకుడై మనచే అట్టి కార్యాలను చేయించగలరు అని నమ్ముటయే విశ్వాసం. ప్రభువైన యేసుక్రీస్తు శిలువపై ఉన్నప్పటి పరిస్థితుల్లో ఇప్పుడు ఎవరైనా ఉన్నారా? లేరనే చెప్పొచ్చు.

మనమేం పరిస్థితుల్లో ఉన్నాం? మనకెంతవరకు లేఖనాలు గుర్తున్నాయి. ఎంతవరకు లేఖనాలను నెరవేర్చుటకు ఇష్టపడుతున్నాం? ఒక్కసారైనా మనజీవితాలలో ఆలోచిస్తున్నామా? మనలో అనేకులు సంవత్సరానికొకసారే దేవుని కార్యాలు గుర్తుంచుకొనేవారిగా కనబడ్తున్నారు. ఆయన శిలువపై చేసిన కార్యం మనదైనందిన జీవితాలలో అనుక్షణం గుర్తుంచుకోదగినది. ఆ కార్యమే ఆయన ఇష్టపడి చేయకపోతే నేడు ఆయన్ని లోక రక్షకునిగా మనం ప్రకటించుట దుస్సాహసమే.

తన మూడున్నర సంవత్సరాల సువార్తా జీవితంలో ఆయన చూపిన ప్రేమ, కనబర్చిన సహోదరభావం అనుదినం అనుక్షణం మన జీవితాలలో కనబర్చాలి.

లేకపోతే క్రైస్తవులుగా మనం పిలువబడుటకు అర్హులమా ? అని అనిపించక మానదు. ఆదివారం. మిగతా రోజుల్లో కూటములందును, ఎల్లప్పుడును ఆయనను మనకన్నీ అను గ్రహించమని అడుగువారిగా మాత్రమే మనముంటే ఆయన దృష్టిలో (లేఖనానుసారంగా) మనం వ్యర్థంగా మిగిలిపోతామనుటలో ఎటువంటి సందేహమక్కరలేదు. ప్రభువైన యేసుక్రీస్తు తన జీవితకాలంలో నెరవేర్చిన వాటిని తెలుసుకొనుటకు మన చేతిలో బైబిలుంది. అది చదివి ధ్యానించి మనబ్రతుకు కాలంలో అనుసరిస్తే చాలు మనమూ ఆయనలా దేవునికి పిల్లలంగా, ఆయనకు సహోదరీ సహోదరులంగా మారుతామనుట లేఖనానుసారం. ఇంతవరకూ ప్రభువు మనసెరిగి జీవించువారు అనేకులున్నారు. మనలో లేఖనానికి వ్యతిరేకంగా ఏవైనావుంటే మార్చుకొనుటకు ప్రయత్నించి

ఆయన కృపకు పాత్రులగుటకు ఇష్టపడదాం. మన నుండి తండ్రియైన దేవుడును, ఆయన కుమారుడైన యేసుక్రీస్తును కోరినదదేనని లేఖనాలు స్పష్టీకరిస్తున్నాయి. వారు పరిశుద్ధులుగా లేఖనాలయందు కన్పిస్తున్నారు. అవి చదువు మనమును పరిశుద్ధులుగా ఉండుటకు ఇష్టపడి లేఖనాలను మన జీవితాలలో ఘనపర్చుటకు ప్రయత్నిద్దాం! అందునిమిత్తమే కదా ప్రభువైన యేసుక్రీస్తు సదాకాలం మనకు తోడై ఉంటారని వాగ్దానం చేసారు. లేఖనాల్లో దేవుని కుమారునిగా కనబడినను తన బ్రతుకుకాలంలో ఆయన చూపిన పరిశుద్ధత మనకు మార్గదర్శకం కావాలి. అది ప్రకటించుటలో మన బ్రతుకులను పండించుకోవాలి. ప్రభువు అటువంటి సహాయం మనందరకును దయచేయాలని వేడుకుందాం. ప్రభువైన యేసుక్రీస్తు శక పురుషులని నేడు లోకమంతా తెలుసు. ఆయన్ని బట్టి కాలాలను లెక్కించుటను తెలిసిందే. అటువంటి ఆధిక్యతలు గల ఆయనపై ప్రపంచంలో మరెవ్వరిపై రాని విమర్శలు చేస్తున్నవారు అక్కడక్కడ కనబడ్తున్నారు. కొందరైతే వారి స్వంత ప్రచారం కోసం ఆ విధంగా విమర్శిస్తున్నారని విజ్ఞులు చెప్తున్నారు. ప్రసిద్ధి చెందిన వారనేకులుండగా క్రీస్తుపై మాత్రమే విమర్శలు . ఎవరేమన్నను ఆయనపై వచ్చిన ఎటువంటి విమర్శయూ నిరూపింపబడక వీగిపోతున్నాయి. అన్నిటినీ జయిస్తూ జయశాలిగా యేసుక్రీస్తు పరిశుద్ధతను ప్రపంచానికి తెలియజేయుచున్న బైబిలును క్రైస్తవులు కలిగియుండుట గొప్ప భాగ్యంగా పరిగణించుకోవాలి. ఇవే విమర్శలు ఇంకొకరిపై రాకుండుట మన కన్నులకు ఆశ్చర్యమే. ఒక వేళ వస్తే వారి పరిస్థితిఏమిటనేది కూడా ఆలోచించగదినదే. మనకైతే దేవుడు తన మహా కృపను బట్టి ప్రభువును , పరిశుద్ధులైన యేసుక్రీస్తను తన కుమారుని అనుగ్రహించినందుకు స్తోత్రములు చెల్లిద్దాం ! తండ్రియైన దేవునికి ప్రభువైన యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతా స్తోత్రములు చెల్లించుచున్నాము.

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. -ఎడిటర్

MARANATHA VEDA PATASALA

మరనాత వేద పాఠశాల

హైదరాబాదు








డా॥ నిరీక్షణ కంచర్ల
డైరెక్టర్ - మరనాత వేద పాఠశాల

రెవ. గుళ్ళపల్లి మోజెస్ చౌదరి
వ్యవస్థాపక అధ్యక్షులు - మరనాత విశ్వాస సమాజము

ఈ క్రింది కోర్సులు ATA ద్వారా గుర్తించబడినవి

| కోర్సు | అర్హత | వ్యవధి |
|---|---|---|
| Dip.Th | 10th పాస్ | 2 సం॥ |
| B.Th | ఇంటర్ పాస్ | 3 సం॥ |

తెలుగు & ఇంగ్లీషు భాషలలో విద్యా బోధన

| M.Div Distance | B.Th/Any Recog. Degree | 3 Years |
|---|---|---|





* అడ్మిషన్లు జరుగుచున్నవి వెంటనే సంప్రదించండి
* ఆసక్తి గల యువతి యువకులు అప్లికేషన్ నిమిత్తం రూ. 100/- పంపి పొందగలరు
* అప్లికేషన్లు ప్రతి విద్యా సంవత్సరం జూన్ 4 లోపు చేరవలెను

డైరెక్టర్
మరనాత వేద పాఠశాల
రాఘవేంద్రనగర్, కూకట్‌పల్లి
హైదరాబాద్ - 500072
ఫోన్: 9849 746464, 040 6527 6717

స్త్రీలకు ప్రత్యేక వృత్తి విద్యా కోర్సులు

పెయింటింగ్ ఎంబ్రాయిడరి
టైలరింగ్ కంప్యూటర్

## టిప్స్



➠ క్యాబేజీ వండేటప్పుడు అందులో చెంచా నిమ్మరసం కలిపితే కూర వాసన రాకుండా ఉంటుంది.

➠ వంట నూనే నిల్వ ఉంచిన డబ్బాలో రెండు లవంగాలు వేస్తే మంచి వాసన వస్తుంది.

➠ బాగా పండిన టమాటాలు పగిలిపోకుండా ఉండాలంటే ఉప్పు నీళ్లల్లో వెయ్యండి.

➠ నిమ్మరసం మిగిలిపోతే అందులో కొద్దిగా ఉప్పువేసి ఫ్రిజ్‌లో ఉంచండి. రెండు మూడు రోజులు వాడుకోవచ్చు.



➠ వంటగది గట్టుమీద జిడ్డు తొలగించాలంటే కాస్త వంటసోడా చల్లి పీచుతో రుద్ది కడిగితే శుభ్రపడుతుంది.

➠ పుల్లవాసన వస్తుంటే పాలు విరిగిపోతాయన్న మాట. ఆ పాలను కాచేటప్పుడు కొద్దిగా వంట సోడా వేస్తే పాలు విరగవు.

➠ ఎండాకాలం పాలు విరిగిపోకుండా ఉండాలంటే పళ్లెంలో నీరుపోసి పాలగిన్నెను అందులో ఉంచాలి.

➠ చెంచాడు నూనెగాని, నెయ్యిగాని వేస్తే కందిపప్పు త్వరగా ఉడుకుతుంది.

➠ ఉల్లిపాయలు త్వరగా వేగాలంటే చిటికెడు పంచదార వేయాలి.

➠ చిన్నపిల్లలకు తలస్నానం చేయించేటప్పుడు కళ్లచుట్టూ కొద్దిగా వ్యాజలిన్ రాయండి. ఇలా చేస్తే షాంపూ కళ్లల్లో పడకుండా ఉంటుంది.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# తృప్తి... కలిగుండాలి!

ఉన్నదాంట్లోనే తృప్తికలిగుండాలని అందరూ చెప్పేవారే! కాని ఆచరించేవారే అతి తక్కువ. నిజానికి ప్రతి మనిషి అలానే తృప్తిచెందడం మొదలెడ్తే పురోగతి అక్కడితోనే ఆగిపోయుండేదన్నది నిజం! ఎందరో మహానుభావులు ఉన్నవాటితోనే సరిపెట్టుకోక సాటిమానవులకు మరింకేదైనా మేలు చెయ్యాలని ఆశించారు. వారి కృషి ఫలితంగానే మన తరం వారందరూ ఎన్నో ప్రయోజనకరమైన వస్తువులను, వైజ్ఞానిక పరికరాలను చూడగలిగాం, ఇకముందు కూడా మరెన్నో చూడగలం. అట్టివాటినెన్నిటినో కనిపెట్టి రాబోయే తరాలకు అందించిన మహానుభావులను ఈ సమయంలో ఓ సారి తలంచుకొని కృతజ్ఞతలర్పిద్దాం. అయితే వారు ఉన్నవాటితో తృప్తిచెందలేదంటే కారణం.... దానికో అర్థం పరమార్థం ఉన్నాయని వారి అసంతృప్తే మరెన్నో ఆవిష్కరణలకు నాంది అయిందని మనకు తెలుసు. వారు సాటివారికోరకు మేలైనవి అందించారు. అలా అందించుటకు ఆయాసమయాల్లో వారి దగ్గరున్న వనరులనే వినియోగించుకున్నారు. వాటితోనే తృప్తి చెంది రాబోవు తరాలకు అనుహ్యామైన వాటిని అందించారు. వారి తృప్తిలో సంతృప్తి కనబడుతుంది. వారి అసంతృప్తి తర్వాత తరాలకు దీవెనగా మారింది. ఆలోచిస్తే ఇందెంతో గొప్ప విషయంగా కన్పడుతుంది. మరి నేటి దినాల్లో మనిషి తృప్తి దేంట్లో చెందాలి? అసంతృప్తి దేంట్లో చెందాలి? అన్నది ఆలోచించాలి.

(ఇది మునుపటిదే! పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరలా ఇవ్వడమైంది.)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

## దేవుని జ్ఞానం – మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



# దేహం మట్టితో చేసిందా?

నేడు మనిషి తన ఆలోచనలతో ఎన్నో ఉపయోగకరమైనవి, అలాగే హానికరమైనవి ఆవిష్కరిస్తున్నాడు. ఉపయోగకరమైనవి ఎన్నైతే ఉన్నాయో అందుకు ధీటుగానే హానికల్గించేవి కూడా ఉన్నాయి. చివరకు మనిషే నాశనపాత్రుడై మానవ బాంబు రూపంలో విధ్వంసాలు సృష్టిస్తున్నాడు. ఇటువంటివన్నీ పుట్టేది ఆలోచనలోనే. మనిషి ఆలోచనే అభివృద్ధికైనా, నాశనానికైనా ప్రధానమైనది. సాధారణంగా ఆలోచన 'బుర్ర'లోనే పుడుతుందని అనుకుంటారు. ఏ పనైనా సఫలీకృతంకాకపోతే 'మట్టిబుర్ర', 'మతిమరుపుబుర్ర'ని అనేకరకాలుగా తిట్టుకొనుట చూస్తున్నాం, వింటున్నాం. నిజంగా మనిషి 'బుర్ర' మట్టైతే పైన చెప్పబడిన ఆవిష్కరణలు జరుగుతాయా? దేవుడు ప్రారంభ నరుని మట్టితో చేసారని, నరునినుండి తీయబడిన ఎముకతో స్త్రీ చేయబడిందని బైబిల్ చెబుతుంది. ఆ తర్వాత ప్రతివారు వారినుండే పుడుతున్నారని చెబుతుంది. ఇది దేవుడు మానవజన్మకు పెట్టిన క్రమమది. టెస్ట్‌ట్యూబ్‌ల ద్వారా పుట్టించేందుకైనా మనిషి అవసరం తప్పనిసరి. చనిపోయిన తరువాత శరీరం శవంగా మారి మట్టైపోతుందనీ బైబిల్లో వ్రాయబడింది. బైబిల్ చెప్పిందే సత్యం. కాని మనిషి జీవించినంతవరకు శరీరం ఓ గొప్ప అద్భుతం. ఎందుకంటే అందున్న దేవుని ఆత్మ వర్ణణాతీతం. ఇది తెలియని కొందరు బ్రతికి ఉన్నా చనిపోయినా మనిషి దేహం మట్టేనని అంటారు. వారిని అవివేకులుగా భావించక వారికి వివేకంతో విశదీకరించాలి. అదెలాగో చదవండి..

చెట్టుతో కాగితాన్ని తయారుచేస్తారు కదా. తయారైయ్యాక కాగితాన్ని కాగితమని అంటామే గాని చెట్టునుండి వచ్చింది కదాయని చెట్టు అనము. అలా పిలుచుట హాస్యాస్పదంగా ఉంటుంది. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లలు.

కాబట్టి దేనినుండి ఏది తయారైందో తెలుసుకొనుట తప్పులేదు కాని ఎందుకు తయారైందో తద్వారా మనకున్న అవసరాలేంటన్నదని గ్రహించుటే ముఖ్యం. కాబట్టి మనిషి వృద్ధిచేసిన టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. సమాజశ్రేయస్సు నిమిత్తం మరిన్ని ఆలోచనలు కలగాలని దేవునిని వేడాలి. ఎందుకంటే ఆశీర్వాదాలోచనలు పుట్టించుట దేవుని చిత్తం. దైవపూరితమైన ఆలోచనలు లేకే నేడు లోకాన దుశ్చర్యలు జరుగుతున్నాయి. కడకు వారి దేహంతోనే అనేకులను మట్టుపెడుతున్నారు. నిజంగా దేవుని ఆత్మ నివసించే దేహం కలిగున్నారని వారు ఎరిగుంటే అలా చేయలేరు. దేహం విలువ తెలుసుకొని దేవునికి మహిమార్థంగా లోకాన బ్రతుకుతారు.

మానవ దేహం విలువ తెలుసుకుంటే దేవునికి మహిమార్థంగా బ్రతికేస్తారా? అనే ఆలోచన మీకు కలగొచ్చు. అవుననే అంటాను. అదెలాగో చెప్తున్నా చదవండి...

ఏదైనా వస్తువు కష్టార్జితంతో కొనుక్కొని ధ్వంసం చేయగలమా? చేయలేంగదా. దానిని ఎక్కడపెట్టాలో నిర్ణయించుకొని, అందరి దృష్టి దాని మీద పడి, దాని గూర్చి చర్చించుకోవాలని ఆలోచిస్తాం. అలాగే దేహం విలువ తెలిసిన వారు దానిని గాయపర్చుకోవడం, నాశనం చేసుకోవడంలాంటి దుశ్చర్యలకు పూనుకోరు. ఎదుటివారిని అలా చేయనివ్వరు. ఇది ముమ్మాటికి నిజం. అలా ఎవరాలోచిస్తారో వారిపై దేవుని దృష్టి వెంటనే కేంద్రీకృతమౌతుంది. దేవునిచే ప్రేమించబడతారు. దేవుడు ఒక్కడే. ఆయనే మనకు తండ్రి. మీ దేవుడు మా దేవుడు అనే తారతమ్యాలు, కులమత బేధాలు మనుష్యులకు తప్ప దేవునికి లేవు. కాబట్టి ఆయన అందరిని ప్రేమిస్తారు. ఆ ప్రేమతో అందర్ని సక్రమమార్గాన నడుపుతారు.

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C*** **: 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9490266640 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :** 'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9490266640

# నాయకత్వపు విలువలు


బిషప్.ఎం.ఎ.పాల్

నిస్సహాయమైన, నిరీక్షణలేని గందరగోళ పరిస్థితిల్లో ఉన్న ప్రపంచములో మనం జీవిస్తున్నాము. దినదినానికి నైతిక విలువలు దిగజారిపోతున్నాయి. జీవితములోని ప్రతిరంగములోను నాయకత్వపు లోటు హెచ్చుగా ఉన్నది. ఏ సమాజమైతే లోకరీతిలో స్థాపింపబడి లోకానుసారముగా కట్టబడుతుందో ఆ సమాజము తప్పకుండా శిథిలమైపోతుంది. గొప్ప సామ్రాజ్యాలైన ఐగుప్తు బబులోను మరియు రోమా సామ్రాజ్యాలు ఎన్నో తరాలు నిలిచియుండునట్లు గొప్ప ఆశయాలతో నిర్మింపబడినప్పటికి విచారకరమైన విషయమేమంటే అవికూడా అదృశ్యమై పోయినవి. జ్ఞాపకముంచుకొనదగిన విశేషాలేమీ మిగల్చకుండానే పూర్తిగా నాశనమైపోయినవి. కాని, స్థిరమైన రాజ్యము, మరియు అత్యున్నతమైన సార్వభౌమాధికారములు కలిగియున్న నాయకుడైన ప్రభువైన యేసు క్రీస్తు మనకున్నాడు.

యేసు క్రీస్తు రాజుగాను, నాయకునిగాను జన్మించెను. నాయకత్వమును గూర్చిన అద్భుతమైన పాఠములను క్రీస్తు యేసు యొక్క జీవితము నుండి నేర్చుకొనగలము. అపొస్తలుడైన పౌలు ఫిలిప్పి 2: 5-11లో క్రీస్తు తన్ను తాను తగ్గించుకొనే తత్వమును సేవకునిగా ఆయన పాత్ర యొక్క స్వభావమును, శైలిని ప్రత్యక్షపరిచాడు. ఇక్కడ క్రీస్తు ఏవిధముగా పరలోక మహిమను విడచి ప్రజలకు సేవ చేయుటకు ఒక సేవకుని బాధ్యతను తన మీద వేసుకొనిన విధానమును బట్టి తండ్రియైన దేవుడు భూమి మీదను, పరలోకములోను కూడా అత్యున్నత స్థానమునకు ఆయనను హెచ్చించెను. అదేమనగా ప్రతిమోకాలు ఆయన నామమున వంగునట్లును, ప్రతినాలుక యేసు ప్రభువని ఒప్పుకొనునట్లును హెచ్చించెను. సేవకుని స్థానమునుండి హెచ్చించ బడుటకు మూలము తగ్గించుకొనే తత్వమని మనము గ్రహించగలము. ఇచ్చట సేవకుడు, నాయకుడు అను రెండు విధములైన స్వభావములను చూచుచున్నాము. సమర్ధుడైన నాయకుడుగా ఉండవలెనంటే సేవకునిగా ఉండుట నేర్చుకోవాలి.

అధికారమును ఆశించుట ద్వారా అనేకసార్లు మనము ఇతరుల మనస్సును నొప్పించవచ్చు. అన్యులు కూడా అజ్ఞానము చేత ఇతరులపై తమ అధికారమును ఉపయోగించుదురు. లేఖనమందలి యేసు బోధలు నాయకుడు సేవకునిగా ఉండాలని తేటపరుచుచున్నవి. స్వయంగా యేసుక్రీస్తు కూడా ఈ లోకమునకు మనుష్యులకు సేవచేయుటకేగాని, సేవ చేయించు కొనుటకు రాలేదు. మార్కు 10:45 లో మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగాని పరిచారము చేయుటకును, అందరికొరకు తన ప్రాణము అర్పించుటకు వచ్చెనని సెలవిచ్చాడు.

ధర్మశాస్త్రప్రవీణుడు, సెన్‌హెడ్రీన్ సభలో అధికారముగల ప్రసిద్ధిచెందిన నాయకుడునైన పౌలు తిరిగి లేచిన క్రీస్తు చేత సంధింపబడిన తరువాత అతని జీవితము పూర్తిగా రూపాంతరము చెందినది. మూడు సంవత్సరములు అరేబియా దేశములో ఉండి విజయవంతమైన జీవితమునకు రహస్యాన్ని మరియు ప్రభువైన యేసు క్రీస్తు యొక్క నమ్మకమైన శిష్యుడుగా ఉండుటకు నేర్చుకొనెను. తాను యేసుక్రీస్తు యొక్క "డ్యూలాస్" అని వ్యాఖ్యానించెను. ఒక బానిసకు ప్రత్యేకమైన హక్కులు కాని, ఆధిక్యతలు కాని ఉండవు. అతడు తన యజమాని ఆజ్ఞలకు విధేయత చూపవలసినదే. ఇతరులను ప్రభావితము చేయగల ప్రతిభావంతమైన నాయకత్వము లోబడుట అనే మాదిరి ద్వారానే చూపించగలము. (పిలిప్పి 3:17) సహోదరులారా, మీరు నన్ను పోలి నడుచుకొనుడి, మేము మీకు మాదిరియైయున్న ప్రకారము నడుచుకొను వారిని గురిపెట్టి చూడుడి. అందుచేత పౌలు తీతుకు మాదిరి కరమైన మంచిపనులు చేయవలెనని హెచ్చరించెను.

తీతు 2:7 "పరపక్షమందుడువాడు మనలను గూర్చి చెడుమాట యేదియు చెప్పనేరక సిగ్గు పడునట్లు అన్నిటి యందు నిన్ను నీవే సత్కార్యములు విషయమై మదిరిగా కనబరుచుకొనుము. నీ ఉపదేశము మోసములేనిదిగాను మాన్యమైనది గాను నిరాక్షేపమైన హిత వాక్యముతో కూడినదిగాను ఉండవలెను'. పౌలు ఇట్టి సలహానిచ్చి పెద్దలను ఏర్పాటు చేయుటకు తీతును క్రేతులో విడిచి పెట్టెను.

తీతుకు 1:5 "నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్న వాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించుట నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని". ఎందుకనగా క్రేతునందలి సంఘములో ఎటువంటి లోపములు కలిగియున్నదో ఈ క్రింది వచనములు ద్వారా మనము గ్రహించగలము. (తీతు 1:10-12). దేవుని ఎరుగుదమని వారు చెప్పుచుందురు గాని, అసహ్యులను, అవిధేయులను ప్రతి సత్కారము విషయము భ్రష్టులునైయుండి, తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు. (తీతు 1:16). ఇట్టి జనుల మధ్య తీతు నాయకత్వము వారిని ప్రభావితము చేసి అచ్చటి సేనను స్థిరపరచెను.

**<u>నాయకునికుండవలసిన అర్హతలు:</u>**

ఒకడు శిష్యుడు కాకుండా నాయకుడు కాలేడు. ఒక నాయకుడు యథార్ధవంతుడై యుండాలి. దర్శనము కలవాడై యుండాలి. (సామెతలు 29:18)

సామెతలు 28: 18"యదార్ధముగా ప్రవర్తించువాడు రక్షింపబడును. మూర్ఖప్రవర్తన గలవాడు హటాత్తుగా పడిపోవును". నాయకుడు దేవుని యొక్క ఉద్దేశ్యమును, ప్రణాళికను ఎరిగినవాడై విధేయతకలవాడై యుండాలి. ఇతడు పాపముతోను, లోకముతోను, ఎన్నడూ రాజీపడనివాడై యుండాలి. భవిష్యత్తును గూర్చి సరియైన గ్రహింపు కలిగి, ప్రణాళికబద్ధంగా జీవించె వాడై యుండాలి. ఎటువంటి భాద్యతనైన స్వీకరించువాడై యుండాలి. పరిపక్వమైన స్థితికలవాడై యుండాలి.

మరి ముఖ్యముగా నాయకుడు కాపరి హృదయమును కలిగిన వాడై వాక్యమును భోధించగల సమర్థుడై యుండవలెను. అతడు తన కుటుంబ వ్యవహారములను, సేవాభారాన్ని సమర్ధవంతముగా నిర్వహిస్తూ తన మాదిరికరమైన జీవితము ద్వారా ఇతరులను నడిపించలగాలి. ఇతరులను నడిపించవలెనంటే నాయకుడు ప్రతిభావంతుడుగాను, అధికారముతో కూడిన జయ జీవతము కలిగి ఏ విషయమునందును రాజీపడనివాడుగా ఉండవలెను. (తీతు 1:5-9).

ఇటువంటి దైవిక నాయకత్వపు ఆవశ్యకత ఈనాడు ఎంతో ఉంది. తన ప్రజలను సరియైన మార్గములో నడిపించుటకై సమర్థులైన నాయకుల కొరకు దేవుడు వెదుకుచున్నాడు.

యిర్మియా 23:3,4"మరియు నేను వాటిని తోలివేసిన దేశములన్నిటిలో నుండి నా గొర్రెల శేషమును సమకూర్చి తమ దొడ్లకు వాటిని రప్పించెదను. అవి అభివృద్ధిపొంది విస్తరించును. ఇక మీదట అవి భయపడకుండను బెదిరిపోకుండను వాటిలో ఒకటైనను తప్పిపోకుండను వీరు నా గొర్రెలను మేపెదరు ఇదే యెహోవా వాక్కు".

ఈలాంటి దైవిక లక్షణములు గల నాయకులను దేవుడు లేపును గాక. ఆమెన్.

## తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

### సైన్స్

- భూకేంద్ర సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది టాలమి.
- నెబ్యూలార్ పరికల్పనను ప్రతిపాదించినది లాప్లెస్.
- భూమికి దగ్గరగా ఉన్న నక్షత్రం సూర్యుడు.
- హేలీ తోకచుక్క 2062 సంవత్సరంలో తిరిగి భూ సమీపానికి వస్తుంది.
- ఇటీవల ఉల్కాపాతం (2004) స్విఫ్ట్‌టటిల్ అనే తోకచుక్కవల్ల జరిగింది.
- మొదటి అంతరిక్ష యాత్రికుడు డెనిస్‌టిటో.
- అత్యధిక పరిభ్రమణ కాలం కలిగిన గ్రహం ప్లూటో.
- నెప్ట్యూన్ అనేగ్రహం తన కక్ష్యను అతిక్రమించడం జరిగింది.
- భ్రమణ, పరిభ్రమణ కాలాలలో ఒకటిగా ఉన్నది చంద్రుడు.
- భూమి యొక్క ఆకారం ఆరంజ్ పండులాగ కన్పిస్తుంది.
- కేసిని ఉపగ్రహ వాహక నౌక శని గ్రహ పరిశోధనకు ఉద్దేశించినది.
- అతి తక్కువ ఉష్ణోగ్రత కలిగిన గ్రహం నెప్ట్యూన్.
- ఖగోళాలలో దూరాలను కొలవడానికి ఉపయోగించిన ప్రమాణం ఆంగ్‌స్ట్రామ్ యూనిట్.
- భూమధ్యరేఖ చుట్టుకొలత 24,814 మైళ్ళు.
- భూమి యొక్క వయస్సు 4.6 బిలియన్ సంవత్సరాలు.
- అత్యధిక ఉష్ణోగ్రత కలిగిన గ్రహం శుక్రుడు.
- సూర్యునికి అతి దగ్గరగా ఉన్న గ్రహం బుధుడు.

### భారతీయం

- డాల్ సరస్సు జమ్ము కాశ్మీరులో ఉంది.
- భారతదేశంలో నీటిపారుదల సౌకర్యాలు అత్యధికంగా బావులు భూగర్భజలాలు ద్వారా లభిస్తాయి.
- సర్దార్ సరోవర్ ప్రాజెక్ట్ నర్మదా నదిపై నిర్మించారు.
- కలకత్తా రేవు పరిరక్షణకు సంబంధించిన బ్యారేజి ఫరక్కా బ్యారేజి.
- కేంద్ర జలసంఘాన్ని 1945లో స్థాపించారు.
- సంకోశ్ బహుళార్ధ సాధక ప్రాజెక్ట్ భూటన్ దేశంలో ఉంది.
- ప్రపంచంలో అతి పొడవైన బహుళార్ధ సాధక ప్రాజెక్ట్ హీరాకుడ్ ప్రాజెక్ట్.
- దేశంలో కాలువల ద్వారా ఎక్కువగా వ్యవసాయ భూములకు నీటి వసతులున్న రాష్ట్రం ఉత్తరప్రదేశ్.
- దేశంలో నీటివనరుల సాంద్రత అధికంగా ఉన్న రాష్ట్రం పంజాబ్.
- భారతదేశంలో వరిని అత్యధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం పశ్చిమబెంగాల్.
- భారతదేశంలో కేంద్ర వరి పరిశోధనా సంస్థ ప్రధాన కేంద్రం కటక్ లో ఉంది.
- భారతదేశంలో గోధుమను ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువగా ఉత్పత్తి చేస్తారు.
- సుగంధ ద్రవ్యాల ఉద్యానవనం అని కేరళ రాష్ట్రాన్ని పిలుస్తారు.

### జి.కె.

- ప్రపంచంలో ఎత్తయిన కోటోపాక్సి అగ్నిపర్వతం ఈక్వెడార్ (ఆండిస్) దేశంలో ఉంది.
- భూమిపై నివసించే జంతువులలోకెల్లా అతి పెద్ద జంతువు ఆఫ్రికన్ ఏనుగు.
- భూమిపై నివసించే జంతువులలోకెల్లా అతి వేగరంగా పరిగెత్తే జంతువు చిరుతపులి.
- వైశాల్యపరంగా ప్రపంచంలోకెల్లా అతి పెద్ద నగరం లండన్.
- ప్రపంచంలో జనాభాపరంగా అతి పెద్దదేశం చైనా.
- వైశాల్యపరంగా మనదేశంలోకెల్లా పెద్ద జిల్లా లఢక్.
- మనదేశంలో పెద్ద గుమ్మటస్థూపమైన గోల్‌గుంబజ్ బీజాపూర్ (కర్ణాటక) లో కలదు.
- మనదేశంలో వేగంగా నడిచే శతాబ్ది ఎక్స్‌ప్రెస్ న్యూఢిల్లీ భోపాల్ నగరాల మధ్య నడుస్తుంది.
- మనదేశంలో ఎత్తైన బాక్రానంగల్ ఆనకట్ట సట్లెజ్ నదిపై నిర్మితమైంది.
- ప్రపంచంలో పెద్ద ద్వీపకల్పం అరేబియా ద్వీపకల్పం.
- ప్రపంచంలో పెద్దదైన బ్రిటిష్ మ్యూజియమ్ లండన్‌లో ఉంది.
- మనదేశంలో పెద్దదైన ఉలార్ సరస్సు కాశ్మీర్ రాష్ట్రంలో ఉంది.
- ప్రపంచంలో ఎత్తయిన టిటికా సరస్సు బొలీవియా దేశంలో ఉంది.

# ఇది నిజం కాదా?!

ఏ మిషనరీ లేక పాస్టరు... విదేశీయులతో మీటింగులు లేక గెట్‌టుగెదర్ లాంటివి పెట్టారంటే చాలు క్రొత్త కార్లు, బిల్డింగులు, స్థలాలు, లేక అధునాతన గృహోపకరణాలు కొన్నట్లే! అలా కాకుంటే విదేశాలు వీరెళ్లొచ్చినా చాలు...! పై చెప్పబడినవన్నీ కొన్నట్లే? ఇలా అనేకమంది విశ్వాసులు రెండు తెలుగు రాష్ట్రాలంతటా తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. ప్రియపాఠకులూ! మీ ప్రాంతాల్లో అలాంటి వారిని గురించి మీకు తెలిస్తే వెంటనే మాకు తెలియజేయండి. సేవకు ఇవ్వబడిన సొమ్ముతో సొంతాస్తులు కూర్చుకొంటూ విలాసాలు వెలగబెట్టుట సేవకాదని వారికి గుర్తు చేద్దాం. తద్వారా వారు మార్పు చెందాలి. సేవ బలపడాలి, మన ప్రభువైన యేసుక్రీస్తు మహిమ పర్చబడాలి. మనందరికి ఆశీర్వాదకారణమదే కావాలి. ఏమంటారు? ఔనంటే వెంటనే అట్టివారి వివరాలు ఫోన్, ఎస్ఎమ్మెస్, ఈమెయిల్ ద్వారా తెలియజేయండి. ప్రభువు మనకు తోడైఉండి నడిపించి, బలపర్చి, ఘనపర్చును గాక! - ఆమెన్.

# ప్రపంచవ్యాప్తంగా డి-విటమిన్ లోపం!

ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు వంద కోట్ల మంది డి విటమిన్ లోపంతో బాధపడుతున్నట్లు అంచనా. ఎముకల పటిష్ఠానికి, మెదడు ఎదుగుదలకు, నాడీ వ్యవస్థను మెరుగుపరచడానికి డి విటమిన్ దోహదపడుతుంది. డి విటమిన్ దివ్య ఔషధం వంటిది. సాధారణ ఇన్‌ఫెక్షన్ల దగ్గర నుంచి గుండె జబ్బులు, కేన్సర్లను కూడా అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తుంది. శరీరానికి నిత్యం 700 నుంచి 2500 మిల్లీ గ్రాముల వరకు కాల్షియం అవసరం కాగా.. 600 నుంచి 4000 ఐయూ (ఇంటర్‌నేషనల్ యూనిట్స్) వరకు డి విటమిన్ అవసరం. వయసు, లింగ భేదాన్ని బట్టి ఈ మోతాదులను నిర్ణయిస్తారు. అయితే జీవన శైలిలో మార్పులు డి విటమిన్ లోపానికి ప్రధాన కారణమవుతోంది. ఈ విటమిన్ ఎక్కువగా సూర్యకాంతి నుంచి అందుతుంది. గుడ్లు, మేక పాలు, ఆకుకూరల్లో కొద్ది మోతాదులో లభిస్తుంది. కానీ ప్రస్తుతం నగరాల్లోని ప్రజలకు ఎండ తగలడం లేదు. దీంతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. నీరసంగా ఉండటం, కండరాల నొప్పులు, తరచూ అనారోగ్యం బారిన పడటం, కోలుకోవడానికి ఎక్కువ సమయం తీసుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తే డి విటమిన్ లోపమే కారణం కావచ్చు. రక్త పరీక్ష ద్వారా విటమిన్ స్థాయిని నిర్ధారించుకుని లోపాన్ని పూడ్చుకోవడానికి వైద్యులు సూచించే సప్లిమెంట్లు తీసుకోవాలి. అలాగే కనీసం వారానికి మూడు సార్లు 15 నిమిషాల పాటు ఎండలో తిరగాలని వైద్యులు సూచిస్తున్నారు.

5 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 1-15 జూన్ 2016



## చాకిరేవు



-ఎడిటర్

# దేవుడే యజమాని

**మీరు దేవునికిని, సిరికిని దాసులుగా ఉండనేరరు ★**

ప్రభువునందు ప్రియులకు యేసుక్రీస్తు పలికిన మాటగా బైబిలునందున్న పై వచనాన్ని మనం గ్రహించుకుందాం. దేవునితో సమానులెవరైనా ఉన్నారా లేక ఉండగలరా ? అని అలోచిస్తే మనమైతే ఎవ్వరినీ ఆయనతో సమానులుగా చేయుటకు సాహసించలేము కాబట్టి లేరని, ఉండ బోరని ఖచ్చితంగా చెబుతాం. మరి యేసుక్రీస్తు ప్రభువే స్వయంగా దేవునితో సిరిని (ధనాన్ని ) సమానంగా చేసి మాట్లాడిన వచనాన్ని మీరు పైన చదివారు. సిరిని కూడా ఒక యజమానుడని ఆయన సంభోదించారు. మన బ్రతుకు కాలంలో మనకు ఇద్దరు యజమానులున్నారని ప్రభువు చెప్పుట వలన తెలిసింది. దాన్ని మనము కాదనలేము. ఇపుడు ఆలోచిద్దాం. మనం ఏ యజమానుని క్రింద ఉన్నామో? మన బ్రతుకు కాలంలో ఏ యజమానుని గూర్చి అధికంగా ఆలోచిస్తున్నామో? ఏ యజమాని మన జీవితాలను శాసిస్తున్నాడో సరిచూసుకోవాలి. ప్రొద్దున్న లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే వరకు మన ఆలోచనలు ఎవ్వరిచుట్టూ తిరుగుచున్నాయే మనకై మనం పరీక్షించుకుందాము! అలా పరీక్షించుకొని మన జీవితాలను దేవుడనే యజమాని వైపు త్రిప్పుకొనుట మేలు. దేవునికి అసాధ్యమైనది ఏమీ లేదని మనందరికి తెలిసిన సంగతే. అది మొదటి మూలపాఠాలలో ఒక వచనం. ఆయన తన కుమారుని ద్వారా లోకాన్ని రక్షించెను. తన బ్రతుకు కాలంలో యేసుక్రీస్తు దేవుని గొప్పతనం , శక్తిని , ప్రేమను , త్యాగాన్ని చూపించారు. దైవత్వము యొక్క "సర్వ పరిపూర్ణత" శరీరాకారముగా క్రీస్తునందు నివసించెనని వ్రాయబడిన వచన గొప్పదనాన్ని లోకానికి చాటి చూపారు. ఇది ఎవరూ కాదనలేని నిజం. అందుకారణంచే లోకములో ఉన్న వాటన్నిటిని (శరీరాశ, నేత్రాశ, జీవపుడంబము) జయించి "జయశాలి"గా ప్రపంచాన్ని తన క్రీస్తు శకం ద్వారా పరిపాలిస్తున్నారు. కానీ ఆయనను నమ్మిన అనేకులు ఆ దేవునికి దాసులుగా ఉంటున్నారా ?లేక లోకాధికారానికి (సిరికి ) దాసులుగా ఉంటున్నారా? ఆలోచించుకొని సరిచేసుకోవాలి. ప్రభువైన యేసుక్రీస్తు లోకమును జయించియున్నానని పలికిన మాట మనందరి జీవితాలకు ఆదరణ కలిగించేది. నమ్మి ఆచరించవలసిన గొప్పమాట. లోకాన్ని జయించిన వానిని కలిగి యున్నామని చెప్పుకునే మనలో అనేకులు కలిగియున్నది ఎవరిని? దేవునినా ? సిరినా? ఆయన తన మూడున్నర సంవత్సరాల కాలంలో చేసిన దేవుని సువార్తాపరిచర్య యావత్తు ప్రపంచంలో విలసిల్లి ఈనాడు మనందరికీ తెలిసింది. ఆయనది ఎంత గొప్ప జీవితం? ఎంత గొప్ప త్యాగం? ఆలోచించాలందరూ. ఆయన దేవుని చిత్తాన్ని నెరవేర్చుట కొరకు తన జీవితాన్నే ధారబోసారు. అందులో ఎంత ప్రేముందో మీరు ఆలోచించాలన్నదే ఈ వ్యాస పరమార్ధం. మరి మీ జీవితాలలో ప్రభువును తెలుసుకుని ఎన్నాళ్ళు అయింది. ఎన్నాళ్లు ఆయన్ను గూర్చి ఇతరులకు తెలియజేయకుండా ఉంటారు? ఆయనను గూర్చి, తండ్రియైన దేవుని గూర్చియు మరింకెప్పుడు తెలియజేస్తారు? అనేకులకు ఎప్పుడు ప్రకటిస్తారు? ఇవ్వన్నీ ఇప్పటికే మీరు చేస్తుంటే సంతోషం. అనేకుల జీవితాలల్లో ఎన్నో సంవత్సరాలు ఇప్పటికే గడిచిపోయుంటాయి. సువార్త (క్రీస్తు జనన, మరణ, పున:రుత్థానములు) తెలియని అనేకులకు ఇంకెప్పుడు ప్రకటిస్తారు. మూడున్నర సంవత్సరాలు ప్రభువు చేసిన సువార్త ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేసిందని నేను ఈనాడు మీకు చెప్పక్కర్లే! మరి ముఖ్యంగా మీ మీ జీవితాలలో ఎన్ని సంవత్సరాలు ప్రభువు నందు గడిచాయో, మరెన్ని సంవత్సరాలు ఆయనను యజమానునిగా భావించి ప్రకటించకుండా మౌనంగా ఉన్నాయెూ మీకైమీరు ఆలోచించుకోండి. ఆయన సులువైన కాడిని ఎత్తుకొని మీ జీవితంలో ఎన్నాళ్లు పయనించారో పరిక్షించుకోండి. సిరి అనే యజమానుని కాడి బహు చెడ్డది సుమా ! ఎందరో దానిని ఆశ్రయించి తమ జీవితాలను తామే ఇహమందు నాశనం చేసుకొని పరలోకానికి వెళ్ళుటకు మార్గం లేకుండా చేసుకుంటున్నారు. క్రైస్తవులు (క్రీస్తును అనుసరించినవారు) అలా కారాదనే ఆ పరమ తండ్రి మనపై ప్రేమతో వ్రాయించిన లేఖనాలే మనకు సాక్ష్యం పలుకుతున్నాయి.దేవుని యెదుట మనం నిల్చున్నప్పుడు లేఖనాలు పలికే సాక్ష్యం మనందర్ని పరలోకం చేర్చేదిగా ఉండాలి. లేకపోతే ఆ లేఖనాలే మనకు వ్యతిరేకమై సాక్ష్యం పలుకుట వలన దైవచిత్తానికి వ్యతిరేకులమై నరకానికి త్రోయబడతాము. వాటి సాక్ష్యం అంతటి బలమైనదని గ్రహించుకుందాము. దేవుడు మన సాక్ష్యాలను లక్ష్యపెట్టరు. లేఖన సాక్ష్యాన్ని బట్టి మనం పరలోకం పొందేవిధంగా జీవించాలి. మనమే కాదు గాని సర్వలోకము మనచే ప్రకటింపబడు సువార్త వలన రక్షింబడునట్లు శ్రమిద్దాం. అటువంటి జీవితాలకు "దేవుడే యజమానుడై" సదాకాలము తోడైయుండి నడిపిస్తారన్నది ముమ్మాటికి నిజం.

# వీళ్లు పాస్టర్లా? బ్రోకర్లా?!

◆ పెళ్లి సంబంధాలు చూస్తామంటూ లేక చూస్తూ దండుకుతింటున్న వారెవరూ పాస్టర్లు కారు.. కాలేరు. వారు బ్రోకర్లు?!

◆ రియల్ఎస్టేట్ బ్రోకర్ల అవతారమెత్తిన వారూ పాస్టర్లు కారు.. కాలేరు. వారూ బ్రోకర్లే!

ఇలాంటి చర్చలు నేడనేక విశ్వాసుల్లో జరుగుతున్నాయి. వీటిపై బ్రదర్ వైకెయార్ వివరణ ఇవ్వనున్నారు. అలాంటి వారిని మీ ఇంటి దరిదాపుల్లోకి రానివ్వకండి. పెళ్లైనా, ఇల్లైనా, మరి దేనిగురించైనా దేవునిపైనే ఆధారపడండి. ఘనకార్యాలు చేయుట.. చేయించుట దేవునికే తగును. మోసగాళ్లబారిన ఎవరూ పడరాదు. క్రైస్తవులమని చెప్పుకొంటూ బ్రోకర్ల ముసుగులోనున్న వారిపై ఆధారపడితే.. ఇతరులకు క్రైస్తవులకు తేడా ఏంటి? ఇక మీరు దేవున్ని నమ్మేదేంటి? మనల్ని పిలిచిన, ఏర్పాటుచేసుకున్న దేవుడు ఘనుడు. ఆయన మనల్ని ఘనపరుస్తారన్న నమ్మకం మాత్రం ఉంచండి. బ్రోకర్ల అవతారాలెత్తి దండుకుంటున్న ఎవరి మాటల్ని నమ్మకండి

**- వాక్యాసక్తిపరులు, తెలుగు రాష్ట్రాలు.**

**టిప్స్** : ➤ కిటికీలు, గోడలపై ఉన్న క్రేయాన్ గీతలు తొలగిపోవాలంటే.. వాటిపై టూత్పేస్ట్ రుద్ది, పొడివస్త్రంతో నెమ్మదిగా తుడిచి చూడండి.

➤ గాజు వస్తువులు కొత్తవాటిలా కన్పించాలంటే.. గోరువెచ్చని నీటిలో కొంచెం మొక్కజొన్న పిండి వేసి ఆ వస్తువులను పావుగంట నానబెట్టి ఆ తరువాత పొడివస్త్రంతో తుడవాలి.

➤ ఉల్లిపాయ, వెల్లుల్లి తరగగానే చేతుల్ని వంట సోడాతో శుభ్రంచేసుకొంటే.. ఆ పదార్థాల తాలూకు వాసన రాదు.

➤ మార్బుల్ నేల అందంగా మెరవాలంటే.. నీటితో తుడిచే ముందు కాస్త బోరిక్ పొడి చల్లి చూడండి.




**10 జూన్**

❖ క్రీ.పూ.323లో విశ్వవిజేత అలెగ్జాండర్ మరణం.

❖ క్రీ.శ.1890 భారతదేశంలో ఆదివారాన్ని వారాంతపు సెలవుదినంగా ఆంగ్లేయులు ప్రకటించారు.

**13 జూన్**

❖ క్రీ.శ.1983లో నాసా ప్రయోగించిన 'పయనీర్-10' రోదసీనౌక నెప్ట్యూన్ను దాటి ఆవలకు ప్రయాణించింది. ఆవిధంగా... సౌరవ్యవస్థనుదాటి ప్రయాణించిన మొట్టమొదటి మానవనిర్మిత వస్తువుగా చరిత్రలో నిలిచిపోయింది.

❖ క్రీ.శ.1991 కమ్యూనిష్టు రష్యాలో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో బోరిస్ఎలిత్సిన్ గెలిచి ఆ దేశానికి తొలి అధ్యక్షుడయ్యాడు.

**14 జూన్**

❖ క్రీ.శ.1967లో చైనా మొట్టమొదటి హైడ్రోజన్ బాంబు ప్రయోగం.

**15 జూన్**

❖ క్రీ.శ.1908లో కలకత్తా స్టాక్ఎక్స్ఛేంజ్ ప్రారంభమైంది.

❖ క్రీ.శ.1911 న్యూయార్క్లో 'కంప్యూటింగ్ టాబ్యులేటింగ్ రికార్డింగ్ కార్పొరేషన్(సీటిఆర్)' సంస్థ ఏర్పాటు. ఇదే ఆ తర్వాత 'ఐ.బి.ఎం' కంపెనీగా రూపాంతరం చెందింది.

❖ క్రీ.శ.2002లో సెకనుకు 10కి.మీ. వేగంతో భూమివైపునకు దూసుకువచ్చిన 2002ఎమ్.ఎన్ ఆస్టరాయిడ్ భూమికి అత్యంత సమీపం(లక్ష ఇరవైవేల కి.మీ.)నుంచి వెళ్లిపోవడంతో పెనుప్రమాదం తప్పినట్టయింది. ఫుట్బాల్ మైదానమంత పరిమాణంలో ఉన్న ఆ గ్రహశకలం భూగోళాన్ని ఢీకొని ఉంటే తీరనిముప్పు వాటిల్లేది.

**16 జూన్**

❖ క్రీ.శ.1903లో 12మంది ఇన్వెస్టర్ల 28వేల డాలర్ల పెట్టుబడితో ఫోర్డ్ కార్ల కంపెనీ ఏర్పాటయింది.

❖ క్రీ.శ.1903లో రష్యాప్రయోగించిన వోస్తోక్-6 రోదసీ నౌకలో ప్రయాణించిన వాలెంటినా తెరిష్కోవా అంతరిక్షయానం చేసిన తొలి మహిళగా చరిత్రకెక్కింది. రోదసీలోకి పయనించేటప్పుడు స్త్రీ, పురుషుల శారీరక మానసిక పరిస్థితుల్లో మార్పులను అంచనా వేసేందుకే రష్యా ఈ ప్రయోగం చేపట్టింది.

**17 జూన్**

❖ క్రీ.శ.1631లో షాజహాన్తో కలిసి ప్రయాణిస్తున్న ముంతాజ్ బేగం ప్రసవసమయంలో అనారోగ్యానికి గురై బుర్హాన్పూర్(మధ్యప్రదేశ్) వద్ద మరణించింది. ఆ దంపతులకు అప్పటికే 13మంది పిల్లలు 14వ సంతానానికి జన్మనిచ్చి ముంతాజ్ మరణించింది. ఆ పరిణామంతో కుదేలైన షాజహాన్ ఆమెపట్లతనకున్న ప్రేమకు ప్రతిరూపంగా 'తాజ్మహల్' నిర్మింపజేసాడు. షాజహాన్ అసలు పేరు ఖుర్రమ్, ముంతాజ్ ఆయన మేనమామ కూతురు. ఆమె అసలు పేరు అర్జుమంద్ బాను.

**19 జూన్**

❖ క్రీ.శ.1981లో భారతదేశపు తొలి జియోస్టేషనరీ ఉపగ్రహం 'ఆపిల్'(అరియన్స్ ప్రోజక్ట్ పే లోడ్ ఎక్స్పరిమెంట్)ను ఫ్రెంచ్ గయానా నుంచి ప్రయోగించారు.

**20 జూన్**

❖ క్రీ.శ.1877 కెనడా, ఒంటారియో, హామిల్టన్లలో అలెగ్జాండర్ గ్రాహంబెల్ తొలి వాణిజ్య టెలిఫోన్ సేవలను ప్రారంబించాడు.

❖ క్రీ.శ.1957 మానవ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు. విశ్వరహస్యాలు తెలుసుకోవాలన్న మహోన్నత లక్ష్యం దిశగా రష్యాతన 'స్పుత్నిక్-1' ఉపగ్రహ ప్రయోగంతో మొదటిఅడుగు వేసింది.

**22 జూన్**

❖ క్రీ.శ.1940లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించారు.

❖ క్రీ.శ.1696 ప్రపంచంలోనే మొట్టమొటది సాయంకాల పత్రిక 'డాక్స్ న్యూస్' వెలువడింది.

**23 జూన్**

❖ క్రీ.శ.1953 జనసంఘ్ పార్టీ స్థాపకులు శ్యామ్ప్రసాద్ ముఖర్జీ కాశ్మీర్లోని ఓ జైల్లో కన్నుమూసారు. ఆయన స్థాపించిన జనసంఘ్ పార్టీనే 'భారతీయ జనతాపార్టీ'గా అవతరించింది.

# శరీరకార్యములు



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైదరాబాద్)

రక్షింపబడిన విశ్వాసులు శరీరకార్యములను విసర్జించి ఆత్మానుసారముగా జీవించాలి. పరిశుద్ధ గ్రంథములో ఆత్మకార్యములు ఏమిటో శరీరకార్యములు ఏమిటో స్పష్టముగా తెలియజేయబడినవి. వాక్యమును అనుసరించి నీలో శరీరకార్యములు ఉంటే వాటిని విడిచిపెట్టి, శరీరమును దాని యిచ్ఛలతో కూడ సిలువ వేసి పరిశుద్ధాత్మతో నింపబడి ఆత్మానుసారముగా నడుచుకోవాలి.

**'నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా ఆపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు. శరీరకార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టివాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను. క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు.'** – గలతీ 5:16,17,19–21,24

శరీరమునకు ఆత్మకును మధ్య ప్రతిదినము యుద్ధము జరుగుతూనే ఉంటుంది. ఈ నిరంతర పోరాటములో నీవు శరీరముపై విజయము పొందాలంటే పరిశుద్ధాత్మ శక్తితో నింపబడాలి. శరీరకార్యములను నెరవేర్చేవారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేరు; నరకపాత్రులవుతారు. శరీరకార్యములలో ఏ పాపము నీలో ఉన్నా నీ ఆత్మీయజీవితమును పాడుచేస్తుంది. కావున నీవు వీటిని తొలగించుకోవాలి.

**1) జారత్వము :** వివాహమునకు ముందు, వివాహానంతరం జరిగించే అక్రమ లైంగిక సంబంధమైన పాపములన్నీ జారత్వము క్రిందకే వస్తాయి. జారత్వము వలన కుటుంబములు పతనమైపోతాయి. జారత్వము జరిగించువాడు కేవలము బుద్ధిశూన్యుడు, తన స్వనాశనమును కోరుకొనువాడని వాక్యములో ఉంది. అనుదినము వార్తలలో అక్రమ సంబంధములు కలిగియుండి వ్యభిచారము జరిగించే వారిని గూర్చి చూస్తూనే ఉంటాము. జారత్వము నిన్ను నాశనము చేస్తుంది గనుక జారత్వమునకు దూరముగా పారిపోవాలి.

**2) అపవిత్రత :** పాపపు తలంపులు, శరీరేచ్ఛలు సహజముగా ప్రతి మానవునిలో కలుగుతూనే ఉంటాయి. వాటిని నెరవేర్చుకుంటూ పోతే నీలో అపవిత్రత చోటు చేసికుంటుంది. రక్షింపబడిన దేవుని బిడ్డలు యేసురక్త ప్రోక్షణలో శరీరేచ్ఛలను చెరపట్టి బంధించి నీ హృదయములు పవిత్రముగా కాపాడుకోవాలి.

**3) కాముకత్వము :** ఈ రోజుల్లో చూస్తే హోమోసెక్సువాలిటి, లెస్బిని జమ్ వంటి స్వలింగ సంపర్కము అనే పాపములు విస్తారముగా జరుగుతున్నాయి. ప్రజలు కామముతో కళ్ళు మూసుకొని కామాంధులై వ్యభిచార పాపము చేస్తున్నారు. సొదొమ గొమొఱ్ఱాలతో ప్రజలు ఈ విధమైన పాపము చేయుటవలన దేవుడు అగ్ని గంధకములతో ఆ ప్రదేశమును కాల్చివేశాడు. అది అంత భయంకరమైన పాపము. కాముకత్వమును నీ హృదయములో నుండి తొలగించుకోవాలి.

**4) విగ్రహారాధన :** విగ్రహారాధన అంటే చెక్కబడిన విగ్రహములకు సాగిలపడటము మాత్రమే కాదు గాని దేవునికన్న ఎక్కువగా వేటిని ప్రేమించినా అవి నీ హృదయములో విగ్రహాలుగా నిలిచిపోతాయి. కాబట్టి నీ పూర్ణహృదయముతో పూర్ణాత్మతో దేవునినే ప్రేమించాలి. ఆయనే పూజనీయుడు, యుగయుగములకు దేవుడైయున్నాడు.

**5) అభిచారము :** అభిచారమంటే మంత్ర శక్తులను ఆశ్రయించడము. ఇట్టి పాపములను విడిచిపెట్టి సజీవుడైన జీవముగల దేవునినే ఆశ్రయించాలి. ఆయన ఎంతైన నమ్మదగిన దేవుడు. సర్వశక్తి గలిగిన దేవుడు. ఆయనకు అసాధ్యమైనది ఏదీలేదు. అందుకే దావీదు భక్తుడు దేవుడే నా ఆశ్రయము, ఉన్నత దుర్గము, రక్షణ శృంగము నా కొండ నా కోట ఆయనే అంటున్నాడు. దయ్యపు శక్తులైన మంత్ర తంత్రములు శకునములు నాశ్రయించకుండ దేవునినే ఆశ్రయించాలి.

**6) ద్వేషము :** విశ్వాసులలో ద్వేషము ఉండకూడదు. నీ హృదయం ప్రేమతో నింపబడాలి. యేసు ప్రభువు ఎవరినీ ద్వేషించలేదు. కాబట్టి నీవు ఎప్పుడూ ఎవరిమీద ద్వేషమును ఉంచుకోవద్దు. భార్య భర్తల మధ్యలో అభిప్రాయ భేదములు వచ్చి ఒకరిని నొకరు గాయపరచుకున్నా వెంటనే మరచిపోవాలి. క్షమించాలి. ఒకరినొకరు ప్రేమించుకోవాలి. పరిచర్య చేయాలి. అప్పుడే దేవుని కృప నీ పిల్లల మీద, కుటుంబము మీద ఉంటుంది. కొందరు భార్యాభర్తలు ద్వేషించుకొంటే కొన్ని సంవత్సరములు మాట్లాడుకోకుండ ఉంటారట. ద్వేషమున్న చోట దేవుని ఆత్మకార్యములు జరుగువు కాబట్టి ద్వేషము నీలోనుండి తొలగించుకోవాలి.

**7) కలహము :** ద్వేషమున్నచోట కలహము ఉంటుంది. కలహమునకు దూరముగా ఉండుట నరులకు ఘనత అని వాక్యంలో ఉంది. ఇంట్లో కలహించకూడదు. ఎవరైనా కలహిస్తే నీవు మౌనంగా ఉండి ప్రార్థించే దైవశక్తి పొందాలి. భార్యా భర్తలిద్దరు కలహిస్తే పిల్లలు ఏమైపోతారు. ఇంటి వాతావరణం అసమాధానముతో నిండిపోతుంది. అట్టి కుటుంబములపైకి దేవుని కనికరము ఎలా వస్తుంది? భర్త కలహిస్తే భార్య మౌనంగా ఉండి తగ్గించుకొని ప్రార్థించి క్షమాపణ అడిగితే దేవుని సమాధానము ఆ కుటుంబముపై దిగుతుంది. ప్రతి కుటుంబము పరలోకమునకు ప్రతిబింబముగా ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు. మాటకు మాట, దెబ్బకు దెబ్బ విశ్వాసులకు తగదు. వీటికి విశ్వాసులు దూరముగా ఉండాలి.

**8) మత్సరములు :** దేవుని బిడ్డలు ఏ వివాదములకు చోటివ్వద్దు. మత్సరమున్నచోట వివాదము, ప్రతి నీచకార్యముంటుంది. కావున నీవు వివాదములకు దూరముగా ఉండాలి.

**9) క్రోధములు :** కోపము వలన నీకు ఏ మేలు జరుగదు. నీవు కోపగించినప్పుడు నీ నరములు కండరములు బిగుసుకుంటాయి. బి.పి. ఎక్కువ అవుతుంది. నీ ముఖము వికారమయిపోతుంది. అందుకే కోపము మానుము; ఆగ్రహము విడిచిపెట్టుము; వ్యసనపడకుము అది కీడుకే కారణమని వాక్యంలో ఉంది. కాబట్టి కోపము విడిచిపెట్టి ఎల్లప్పుడు సంతోష సమాధానములతో జీవించాలి. చిన్న బిడ్డలు పోట్లాడుతారు; ఒకరినొకరు కొట్టుకుంటారు గాని మరుక్షణమే కలసిపోతారు. ఆలాగు చిన్నబిడ్డవలె నీ మనసు మారిపోవాలి.

**10) కక్షలు :** కొందరు ఎప్పుడో ఎవరో చేసిన తప్పును మనస్సులో పెట్టుకొని పగతో ప్రతీకారము తీర్చుకోవాలి. కక్ష సాధించాలనుకోవడం మంచిది కాదు. అది దైవ స్వభావమునకు విరుద్ధమైనది కాబట్టి నీలో నుండి తొలగించుకోవాలి. అన్నిటిని వెంట వెంటనే మరచిపోవాలి. క్షమించాలి. నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు.

**11) విమతములు :** విమతములు అంటే భిన్నాభిప్రాయములు. సాతానుడు విశ్వాసులను చెదరగొట్టుటకు నానారకములైన బోధలను వాని తంత్రములుగా వాడుతాడు. దేవుని వాక్యము ఏమి చెబుతుందో దానినే అనుసరించాలి. పరిశుద్ధాత్ముడే బోధకుడుగా, దేవుని వాక్యమే నీ బోధగా ఉండాలి. విమతములకు చెవి యొగ్గకూడదు.

**'మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవును గాక'.** – గలతీ 1:8

దేవుని వాక్యమునకు భిన్నముగా ఉన్న దేనినీ నమ్మకూడదు. వాక్యము నీ పాదములకు దీపముగా నీ త్రోవకు వెలుగైయున్నది. కాబట్టి దేవుని వాక్యము నుండి వైదొలగి విభిన్న బోధల తట్టు తిరుగవద్దు.

**12) భేదములు :** కొందరు ఇతరుల మధ్యలో విభేదముల పుట్టించడమే పనిగా పెట్టుకుంటారు. కుటుంబములలో, సంఘములలో భేదములు పుట్టిస్తు ఐక్యతను పాడుచేస్తారు. కుటుంబములోనైనా సంఘములోనైనా ఐక్యత ఉన్నప్పుడే దేవుని ఆశీర్వాదము, శాశ్వత జీవము ఉంటుంది. (కీర్తన 133) విభేదములు పుట్టించడము సాతాను స్వభావము కావున నీవు వీటికి దూరముగా ఉండాలి.

**13) అసూయలు :** ప్రేమ లేకుంటే ఈర్ష్య, అసూయలు చోటు చేసుకుంటాయి. ప్రేమయందు నిలిచియుండిని వాడు మరణమందు నిలిచియుంటాడు. వాడు హత్య చేయుటకు కూడ వెనుకతీయడు. హృదయములోనున్న కల్మషము వానిని ఆ విధముగా నడిపిస్తుంది. నీ మాటలు, క్రియలు, ప్రవర్తన మారిపోతుంది. కాబట్టి నీ హృదయంలో నుండి అసూయను తొలగించుకొని హృదయం ప్రేమతో నింపుకోవాలి.

**14) మత్తతలు :** మద్యముతో మత్తులై యుండకూడదని వాక్యం తెలియజేస్తుంది. విశ్వాసులు ఆత్మపూర్ణులై యుండాలి. విశ్వాసులు త్రాగుడుకు దూరముగా ఉండాలి. త్రాగినప్పుడు మత్తులో మునిగి వివేచన కోల్పోయి చేయరాని కార్యములు చేస్తావు; మాట్లాడకూడని మాటలు మాట్లాడుతావు. త్రాగుడు అనే బలహీనత వలన అనేక కుటుంబములు కూలిపోతున్నాయి.

**'ఎవరికి శ్రమ? ఎవరికి దు:ఖము? ఎవరికి జగడములు? ఎవరికి చింత? ఎవరికి హేతువులేని గాయములు? ఎవరికి మంద దృష్టి? ద్రాక్షారసముతో ప్రొద్దుపుచ్చువారికే గాదా, కలిపిన ద్రాక్షారసము రుచిచూడ చేరువారికే గదా. ద్రాక్షారసము మిక్కిలి ఎఱ్ఱబడగును. గిన్నెలో తళతళలాడుచుండగను త్రాగుటకు రుచిగా నుండను దానివైపు చూడకుము పిమ్మట అది సర్పమువలె కరచును. కట్లపామువలె కాటువేయును. విపరీతమైనవి నీ కన్నులకు కనబడును. నీవు వెఱ్ఱిమాటలు పలుకుదువు. నీవు నడిసముద్రమున పండుకొనువానివలె నుందువు. ఓడకొయ్య చివరను పండుకొనువానివలె నుందువు. – నన్ను కొట్టినను నాకు నొప్పి కలుగలేదు. నామీద దెబ్బలు పడినను నాకు తెలియలేదు. నేనెప్పుడు నిద్ర మేల్కొందును? మరల దాని వెదకుదును అని నీవనుకొందువు.'** – సామెతలు 23:29–35

త్రాగుబోతులు దరిద్రులవుతారు కాబట్టి త్రాగుడు అలవాటు నీలో నుంటే దానిని విడిచిపెట్టాలి.

**15) అల్లరితో కూడిన ఆటపాటలు :** పెద్ద శబ్దముతో మ్యూజిక్, సినిమా పాటలు పెట్టుకొని పోకిరిచేష్టలు చేస్తు అల్లరితో కూడిన ఆటపాటలు విశ్వాసులకు తగవు. ఇటువంటి కార్యములున్న చోట దేవుని ఆత్మ ఉండదు.

**'మనము పోకిరిచేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితో కూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపూజలు మొదలైనవాటియందు నడుచుకొనుచు, అన్యజనుల ఇష్టము నెరవేర్చుచుండుటకు గతించిన కాలమే చాలును.'** –1 పేతురు 4:3

ఈ రోజులలో క్రైస్తవుల శుభకార్యములలో పెళ్ళిళ్ళు, పుట్టిన రోజులలో సినిమా పాటలు, అల్లరితో కూడిన ఆటపాటలుండటము సిగ్గుచేటు. రక్షింపబడిన తరువాత అన్యజనులవలె ఉండకూడదు. ప్రాచీన స్వభావమును విడచి నవీన స్వభావము ధరించుకోవాలి. నీ జీవితములో నీ ఇష్టము కాదు దేవుని చిత్తము నెరవేర్చాలి. గొఱ్ఱె, శరీరమునకు ఏదైనా మురికి అంటితే ఏదైనా చెట్టుకుగాని గోడకుగాని దాని శరీరమును రుద్దుకుంటూ మురికిని వదిలించుకుంటుంది. అంత వరకు అది నెమ్మదిగా ఉండదు. విశ్వాసులు గొఱ్ఱెలతో పోల్చబడ్డారు. నీకు ఏదైనా అపవిత్రత, లోకమాలిన్యము అంటుకుంటే యేసురక్తములో కడుగబడి పరిశుద్ధపరచబడాలి.

పైన పేర్కొనబడిన శరీర కార్యములలో ఏదీ విశ్వాసులలో ఉండకూడదు; ఉంటే ప్రార్థన ద్వారా తొలగించుకోవాలి. శరీర కార్యములు జరిగించేవారు దేవుని రాజ్యమునకు వారసులు కాలేరు. దేవుని ఉగ్రత అట్టివారిపైకి వస్తుంది. కాబట్టి శరీరకార్యములు జయించి ఆత్మనియమములలో నడుచుకోవాలి. దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గముతో శరీర కార్యములను చంపివేయాలి. దేవునికి లోబడి యుండి దేవుని వాక్యము ఎత్తిపట్టి అపవాదిని ఎదిరించాలి. అప్పుడు వాడు నీ యొద్ద నుండి పారిపోతాడు.


**'కావున భూమిమీదనున్న మీ అవయవములను, అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను, దురాశను, విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపి వేయుడి. వాటివలన దేవుని ఉగ్రత అవిధేయుల మీదికి వచ్చును.'** – కొలస్సీ 3:6

**'అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి; జారులైనను విగ్రహారాధికులైనను వ్యభిచారులైనను ఆడంగితనముగల వారైనను పురుషసంయోగులైనను దొంగలైనను లోభులైనను త్రాగుబోతులైనను దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు. మీలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసుక్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి."** – 1 కొరింథీ 6:6–11

ఎవరు కూడ పుట్టుకతో పవిత్రులు కారు. యేసు రక్తము చేత మనము కడుగబడి పరిశుద్ధ పరచబడ్డాము. కావున నీవు ఇక పాపము జోలికి పోకూడదు. ప్రాచీన స్వభావమును వదిలిపెట్టి నవీన స్వభావమును ధరించుకోవాలి.

**'కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశలవలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదలుకొని మీ చిత్తవృత్తియందు నూతన పరచబడినవారై, నీతియు యథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీనస్వభావమును ధరించుకొనవలెను.'** – ఎఫెసీ. 4:22–24.

# నిత్యనివాసం



శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

పరలోకమే – నా శాశ్వతమున్నదేశము – పవిత్రులుండునదె –
నా నిత్య నివాసము.
పరముజీవమునిచ్చు – పరమానందమొసగుదేశం – నా నిత్య నివాసము.
పసిడి సౌధాల – ప్రదీప్తకాంతులున్నదేశం – నా నిత్య నివాసము.
పరిశుద్ధులైన వారుండుదేశం – క్రీస్తుతో కూడ నిత్య రాజ్యమ్ము
సేతురచట అదె – నా నిత్య నివాసము.
పరిశుద్ధ పట్టణం – నా దేశం – నూతన యెరూషలేం – నా నిత్య నివాసము
పట్టణ పునాదులు – పండ్రెండు ముత్యములతో కట్టబడిన నా దేశము – నా నిత్య నివాసము
ప్రభావము – ఘనత – మహిమ – నిత్యము – గొఱ్ఱెపిల్ల క్రీస్తుకే నెంచు పొగడబడుచున్న దేశము –
నా నిత్యనివాసము
ఫలములున్నదేశం – అవి నిత్యజీవఫలములు – నిత్యముండునదె – నా నిత్యనివాసము
పరలోకమందున్న నా దేవుని మహిమ గలది నా దేశం – ధగ ధగ మెరియు రత్నములుండునదె –
నా నిత్యనివాసము
ప్రకాశించుటకు –సూర్యుడు చంద్రుడుండని దేశం గొఱ్ఱెపిల్ల దీపకాంతి నిత్యముండునచట అదె
– నా నిత్య నివాసము
ప్రభువులకు ప్రభువు – రాజులకు రాజు – సత్యవంతుడున్నదేశం – నా నిత్య నివాసము
ప్రభువే – ప్రకాశించుదేశం – యుగయుగములు – నిత్యముండునది నా దేశం – నా నిత్య నివాసం.

# జరిగిన కార్యక్రమాలు టూకీగా...!

## విజయనగరం శ్రీమతి మనోహరమ్మ జ్ఞాపకాలు

**మే 15 :** శ్రీమతి మనోహరమ్మ మొన్న 5వ తేదీన ప్రభువునందు నిద్రించారు. ఆ తదుపరి వారి కుటుంబీకులు 15వ, తేదీన జ్ఞాపకార్ధ కూడిక జరిపారు. అందుకు సంబంధించిన చిత్రమాలికలే ఇవి.



'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్




మాట్లాడుతున్న రెవ.జోసఫ్ ప్రకాశ్



పాల్గొన్న సంఘ నాయకులు



ప్రొ.శామ్‌కుమార్

## రెవ.ఈలి జార్జిరాజు జ్ఞాపకార్థ కూడిక



**విశాఖపట్నం, మే 30 :** 'హెబ్రోను హౌస్ ఆఫ్ వర్షిప్' స్థాపకులు మరియు దివంగత క్రైస్తవ నాయకులు రెవ.ఈలి జార్జిరాజు జ్ఞాపకార్థ కూడికను సంఘస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడుతూ తమ అనుభవాలను పంచుకున్నారు. రెవ.సుధాకర్, మెర్సి సుధాకర్ (రెవ.జార్జిరాజు కుమార్తె) దంపతులు కార్యక్రమాన్ని ఆద్యంతం ఘనంగా జరిపారు.



రెవ.సుధాకర్



రెవ.రాయ్ థియోఫిలస్




సిస్టర్ మెర్సీ సుధాకర్

**జూన్ 11 :** శ్రీ మైలాబత్తుల రాజరత్నం మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్‌కు సంబందించిన బ్రదర్ కుమార్‌బాబు దంపతులు మరియు కుటుంబీకులు తమ ట్రస్ట్ తరపున చెక్కుల పంపిణీ చేసారు. రెవ.విల్సన్ బాబు కార్యక్రమంలో ప్రసంగించారు. కుమార్ బాబు ఈ కార్యక్రమాన్ని ఇకముందూ జరపాలని కోరుకున్నారు.




మాట్లాడుతున్న బ్రదర్ కుమార్ బాబు



## రిచర్డ్ మరియు సజీవి ల వివాహ మహోత్సవం


**విశాఖపట్నం మే 20 :** బిషప్ ఎం.ఎ.పాల్ మనుమడు మరియు బ్రదర్ శామ్యూల్ తాటికొండ కుమారుడు రిచర్డ్ వివాహం సజీవి తో జరిగింది. బ్రదర్ అనిల్ కుమార్, బిషప్ రుటువి వధూవరులను ఉద్దేశించి దీవెనలతో వాక్యాన్ని అందించారు. సేవకులు, మిషనరీలు, బంధుమిత్రులు తదితరులెందరో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.. ప్రార్థించారు.



నూతన వధూవరులు రిచర్డ్, సజీవి



బిషప్ రుటువి (కెన్యా)



బ్రదర్ అనిల్ కుమార్



బ్రదర్ శామ్యూల్ తాటికొండ

అనేక క్రైస్తవ ఇండ్లు.. వృద్ధాశ్రమాలను తలపిస్తున్నాయ్ – బ్రదర్ వైకెయార్ (రాబోవు 'క్రైస్తవనాడు'లో) భూమికి భారం.. పిల్లలకు దూరం.. వృద్ధాప్య జీవితం!

## స్తుతి సువార్త సంగీత సునాద సంస్థ నుంచి పాటల సిడి రిలీజ్



మాట్లాడుతున్న రెవ.కుమార్‌దాస్ వేదికపై డా.ఎన్.జయకుమార్రావ్, బిషప్ ఎం.ఎ.పాల్ మరియు తదితరులు

CHRISTAVA NESTAM.COM
Search, associate and strengthen
క్రైస్తవ సహోదరుని కలుసుకునే వేదిక, వెబ్‌సైట్ లిస్టింగ్ కొరకు ఒక సాంఘిక ప్రసారమాధ్యం
Search Christian friend using the websiteknow the address of listed Christian people by simply calling or messaging below Number @ 8885055999
Make your service Accessible /Visible to everyone by listing it in
www.christavanestam.com
and Create your own page to reach others. You can keep your Videos, Services, Google Map, Photos, Messages
కేవలం 500 రూ॥ లకే వెబ్‌సైట్
సెల్ : 7075000019



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.